# రోజు వారీ పరక్షలు – సాంఘిక శాస్త్రం – పదవ తరగతి తె.మీ

## డే – 1 11-04-2020. www.bestsocialteacher.com

## పాఠం1 : భారతదేశం – భౌగోళిక స్వరూపాలు.

25

1. క్రింది ప్రాంతాలను ఉత్తరం నుండి దక్షిణానికి అమర్చండి ½M
ఎ) అండమాన్ దీవులు బి) నీలగిరులు సి) సాత్పురా పర్వతాలు డి) గంగోత్రి
జ. గంగోత్రి, సాత్పురా పర్వతాలు, అండమాన్ దీవులు, , నీలగిరులు

2. తూర్పు కోస్తా తీరములో భాగాలు ½ M
ఎ) సర్కారు తీరము బి) కోరమాండల్ తీరము సి) ..........?
జ. ఉత్కళ తీరం

3. ఏ కొండలను పూర్వాంచల్ గా పిలుస్తారు? ½ M
జ. భారత దేశమునకు తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయ పర్వతములు. (లేదా)
ఈశాన్య సరిహద్దు రాష్ట్రాలలో గల తక్కువ ఎత్తు గల తూర్పు హిమాలయాలను పూర్వాంచల్ గా పిలుస్తారు.

4. క్రింది వానిలో సరికాని దానిని గుర్తించి జవాబు పత్రంలో వ్రాయండి. ½ M
కాంచన గంగ, ధవళగిరి, దొడబెట్ట, అన్నపూర్ణ
జ. దొడబెట్ట ( ఇది దక్షిణ భారతదేశంలో కలదు)

5. ప్రవాళభిత్తికల వలన ఏర్పడిన దీవులు ఏవి. ½ M
జ. లక్ష దీవులు

www.bestsocialteacher.com

6. మిష్మి కొండలు గల రాష్ట్రం.......... ½ M
జ. అరుణాచల ప్రదేశ్

7. టెరాయి అనగానేమి? 1M
జ. చిత్తడి ప్రాంతం

8. డూన్ అనగానేమి? ఉదాహరణ ఇమ్ము. 1M
జ. హిమాచల్ పర్వతాలకు, శివాలిక్ కొండలకు మధ్య గల సన్నని సమతల దైర్ఘ్య లోయలను డూన్లు అని పిలుస్తారు.
ఉదాహరణ: కోట్లీ డూన్, పాట్లీ డూన్, డెహ్రాడూన్.

9. హిమాలయాలలో సమాంతర శ్రేణులను పేర్కొనుము. 1M
జ. హిమాద్రి, హిమాచల్, శివాలిక్

10. భారతదేశ ఉనికిని గురించి వ్రాయుము. 1M
జ. భౌగోళికంగాభారతదేశం 8° 4'- 37° 6' ఉత్తర అక్షాంశాల మధ్య 68° 7'- 97° 25' తూర్పు రేఖాంశాల మధ్య ఉత్తరార్ధగోళంలో ఉంది.

11. లారేషియా అనగానేమి? 1M
జ. 2000 మి. సం. ల క్రితం టెథిస్ సముద్రానికి ఉత్తర దిశగా ఉన్న భూభాగం. దీనిని అంగారా భూమి అని కూడా అంటారు.

12. GST మరియు IST ల మధ్య సమయ వ్యత్యాసమెంత? 1M
జ. 5 గంటల 30 నిముషాలు

13. ఆంధ్ర ప్రదేశ్ తీర రేఖ పొడవు ఎంత? 1M
జ. 972 కిమీ.

14. భారత ద్వీపకల్పం అనే పదాన్ని మనము ఎందుకు తరచుగా ఉపయోగిస్తాము? 2M
జ.
1. భారతదేశానికి తూర్పున బంగాళా ఖాతం, పడమర అరేబియా సముద్రం, దక్షిణాన హిందూ మహా సముద్రం కలవు.
2. భారత భూభాగం మూడు వైపులా సముద్రపు నీటితో ఆవరించబడి ఉంది.
3. ఉత్తరాన హిమాలయ భాగం భారత భూభాగంతో కలపబడి ఉంది .
4. ఈ విధంగా మూడు వైపులా నీరు ఉండి, ఒక వైపు భూభాగం ఉన్న భౌగోళిక ప్రదేశాన్ని ద్వీపకల్పం అంటారు.
5. పైన తెల్పిన కారణాల వలన దక్షిణ భారతదేశాన్ని(భారతదేశం )"భారత ద్వీపకల్పం" అని తరచుగా పిలుస్తుంటాము.



www.bestsocialteacher.com

**15. "గంగా సింధు మైదానము అత్యధిక జనసాంద్రత గల ప్రాంతము" కారణములతో వివరించుము** **2M**

జ. 1. గంగా –సింధు మైదానం లో సారవంతం అయిన ఒండలి నేలలు కలవు. కారణంగా పంటలు పుష్కలంగా పండుతాయి.

2. మైదాన ప్రాంతంలో ప్రవహించే జీవనదులు ఆహార మరియు వాణిజ్య పంటలకు మేలు చేస్తున్నాయి.

3. మానవుల జీవనానికి అనుకూలమైన అన్ని రకాల పరిస్థితులు ఇక్కడ ఇమిడి ఉన్నాయి.

4. గృహ నిర్మాణం, నేలలు సారవంతం గా ఉండటం, ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభించడం వలన ఈ ప్రాంతంలో జనసాంద్రత ఎక్కువ

**15. భారతదేశ భౌగోళిక స్వరూపములెన్ని? అవి ఏవి?** **2M**

www.bestsocialteacher.com

జ. భారతదేశంలో గల భూస్వరూపములు ఆరు. అవి.

హిమాలయాలు, గంగా- సింధు మైదానం, ద్వీపకల్ప పీఠభూమి, తీరప్రాంత మైదానాలు, థార్ ఎడారి, దీవులు:

**18. భారతదేశపు తూర్పు తీర మైదానం గురించి వ్రాయుము.** **2M**

జ. 1. తూర్పు తీర మైదానం తూర్పు కనుమలకు, బంగాళా ఖాతానికి మధ్య నెలకొని ఉంది.

2. ఇది నదులచే తేబడిన సారవంతమైన ఒండ్రు మృత్తికలతో ఉంది.

3. ఈ ప్రాంతంలో మహానది, గోదావరి, కృష్ణ, పెన్నా డెల్టాలు ఉన్నాయి.

4. ఈ ప్రాంతంలోనే చిల్కా, కొల్లేరు, పులికాట్ సరస్సులున్నాయి.

**19. భారతదేశంలో వ్యవసాయ సుసంపన్నతకు హిమాలయ పర్వతాల ప్రభావమే కారణం. భారతదేశానికి హిమాలయాలు ఎందుకు అంత ప్రాముఖ్యతను వహించాయి.** **4M**

జ. 1. నైరుతి ఋతుపవనాలను అడ్డగించి వర్షాల విస్తరణకు దోహదపడుతున్నాయి.

2. హిమాలయాలలోని గంగా, సింధు వంటి జీవనదులు వ్యవసాయానికి అవసరమైన నీటిని అందిస్తున్నాయి.

3. హిమాలయాల నుండి నదులు సారవంతమైన ఒండ్రు మట్టిని తీసుకువస్తున్నాయి.

4. ఈ సారవంతమైన మృత్తికలు ఉత్తర భారతదేశంలోని విశాలమైన మైదానాలలో నిక్షిప్తం చేయబడుతున్నాయి.

5. హిమాలయ నదుల వల్ల ఏర్పడిన మైదానాలు ఎంతో సారవంతమైనవి.

6. ఇవి భారతదేశ వ్యవసాయ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

7. హిమాలయ పర్వతవాలులు వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నాయి.

8. పర్వత వాలులలో ప్రముఖంగా పండించే పంట తేయాకు.

9. ఆపిల్, ద్రాక్ష, మల్బరీ, చెర్రీ, పీచ్, అప్రికాట్ వంటి పండ్లు, బాదం, వాల్ నట్ వంటి గింజలు పండును.


10. హిమాలయ నదులపై నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా ఉత్పతి అయిన విద్యుచ్ఛక్తి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతుంది.

ఈ విధంగా భారతీయ వ్యవసాయాభివృద్ధికి హిమాలయాలు దోహదపడతాయి.

www.bestsocialteacher.com

**20.** భారత అవుట్ లైన్ పటములో క్రింది ప్రాంతాలను గుర్తించండి. **4M**

a) కె2 b) సర్కారు తీరం c) తూర్పు కనుమలు d) భారత శ్రీలంకలను విడదీయు జలసంధి.




www.bestsocialteacher.com

www.bestsocialteacher.com

www.bestsocialteacher.com

- KSV KRISHNA REDDY, HEADMASTER, ZPHS, GANTI, EGDT, 9492146689

# BEST SOCIAL TEACHER WHATSAPP GROUP

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు నియమాలు

- పాఠశాల సమయంలో బెస్ట్ సోషల్ టీచర్ గ్రూపులో పోస్టులు చేయరాదు.
- గ్రూపులో వ్యక్తిగత చాటింగ్ చేయరాదు. అసంబద్ధ స్టిక్కర్లు పంపరాదు. (మీరు వ్యక్తిగత సెలవులో ఉన్నప్పటికీ పాఠశాల పనివేళలలో గ్రూపులో పోస్టింగ్స్ చేయరాదు)
- మన గ్రూపు సాంఘిక శాస్త్ర విషయచర్చకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో మాత్రమే ఏర్పరచబడినది. ఇతర సబ్జక్టులవారిని చేర్చమని కోరరాదు. చేర్చరాదు.
- గ్రూపులో చేరదలచుకున్నవారు అడ్మిన్ వాట్సాప్ నెంబరుకు మాత్రమే తమ వివరములను (పేరు, పనిచేసే పాఠశాల, మండలం, జిల్లా) వాట్సాప్ సందేశం రూపంలో పంపవలెను. గ్రూపులో యాడింగ్ రిక్వెస్టు పంపరాదు. ఉపాధ్యాయినిలను వారి వ్యక్తిగత సమ్మతి లేకుండా గ్రూపులో చేర్చలేము.
- అడ్మిన్ నెంబరు **9492146689** ను మీ ఫోన్ కాంటాక్ట్ లలో సేవ్ చేసుకొనవలెను. (ముఖ్యమైన సందేశములు మీకు వ్యక్తిగతంగా పంపే నిమిత్తం.)
- గ్రూపు సభ్యులందరూ తాము సబ్జక్టులో తయారు చేసిన లేదా సేకరించిన అంశములను గ్రూపు సభ్యులతో పంచుకోవాలి. కేవలం స్వీకర్తలుగా ఉండరాదు.
- గుడ్మార్నింగ్, పండుగ శుభాకాంక్షలు, వ్యక్తిగత ఫోటోలు వంటివి గ్రూపులో పంపరాదు.
- వ్యక్తిగత దూషణలకు దిగరాదు. వ్యర్ధ వాదనలు చేయరాదు.
- మీవంతుగా సబ్జెక్టు పరంగా మీ పాఠశాలలో చేసిన ఏ విషయమునైననూ పంచవచ్చు.
- సబ్జెక్టు విషయములు తప్ప ఇతర విషయములు ఏవీ పోస్టు చేయరాదు.
- యూనియన్ మెసేజ్లు, అడ్వర్టైజ్ మెంట్లు, మూఢనమ్మకాలు గ్రూపులో పంచరాదు.
- సబ్జెక్టు సందేహములు మాత్రమే పోస్టు చేయవలెను. సబ్జక్టులో సందేహములను నిష్ణాతులైన సభ్యులెవరైనా నివృత్తి చేయవచ్చు. కేవలం అడ్మిన్ మాత్రమే స్పందించాల్సిన పనిలేదు.
- వివిధ మతాలు, కులాలు, రాజకీయ పార్టీలను కించపరిచేలా మరియు ప్రభుత్వ విధానాలను, నాయకులను విమర్శిస్తూ సందేశాలు, వ్యాఖ్యలు చేయరాదు. ఇతరులు పంపే ఫార్వార్డింగ్ మెసేజ్లు సరైనవో కావో తెలియకుండా మన గ్రూపులో ఫార్వార్డ్ చేయరాదు.
- సబ్జెక్టుకు సంబంధించి మీరు గ్రూపులో షేర్ చేసే ప్రతీ ఫోటోకు, వీడియోకు వివరణ చేర్చవలెను.
- గ్రూపు నియమాలు పాటించని వారిని వెంటనే తొలగించుట జరుగును. దీనిపై అడ్మిన్ దే తుది నిర్ణయం. మీరు వాట్సాప్ నెంబరు మార్చుకున్నప్పుడు, గ్రూపును విడిచేటప్పుడు అడ్మిన్ కు తెలియపరచవలెను. లేనట్లయితే మరళా చేర్చే అవకాశాన్ని కోల్పోతారు. పదవీ విరమణ పొందే వారు అడ్మిన్ కు తెలియపరిచి వైదొలగాలి. మరళా చేర్చకుండా ఉండేందుకు.

www.bestsocialteacher.com

https://www.bestsocialteacher.com/

BEST SOCIAL TEACHER

సాంఘిక శాస్త్రం సమున్నతం

**FOR LATEST UPDATES IN SOCIAL STUDIES JOIN IN**

**BEST SOCIAL TEACHER**

**WHATSAPP GROUP**

TO JOIN IN GROUP SEND YOUR DETAILS TO


**GROUP ADMIN**

**KSV KRISHNA REDDY, GHM,**

**ZPHS, GANTI, EAST GODAVARI**

**ADMIN NO. 9492146689.**